Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 188 బుధవారం 29-05-2024 పేజీలు : 5

**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# పోలింగ్ తరువాత బీఆర్ఎస్ సైలెంట్..

**హైదరాబాద్:** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తరువాత.. బీఆర్ఎస్‌లో సైలెంట్ కనబడుతుంది. ఎక్కడా హడావిడి కనబడటం లేదు. నేతలు కూడా.. ఎన్నికల పోలింగ్ గురించి పెద్దగా చర్చించడం లేదు. అయితే, రెండు నియోజకవర్గాలు మినహా మిగతా ఐదు నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇవ్వలేమన్న భావన కనబడుతుంది. దీంతో ఇక్కడ ఫలితం ఏ విధంగా వస్తుందో ఉత్కంఠ నేతల్లో కనబడుతుంది. కరీంనగర్ పరిధిలో బీఆర్ఎస్ అవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు హడావిడి కనిబడింది. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తరువాత.. బీఆర్ఎస్‌లో సైలెంట్ కనబడుతుంది. ఎక్కడా హడావిడి కనబడటం లేదు. నేతలు కూడా.. ఎన్నికల పోలింగ్ గురించి పెద్దగా చర్చించడం లేదు. అయితే, రెండు నియోజకవర్గాలు మినహా మిగతా ఐదు నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇవ్వలేమన్న భావన కనబడుతుంది. దీంతో ఇక్కడ ఫలితం ఏ విధంగా వస్తుందో ఉత్కంఠ నేతల్లో కనబడుతుంది.

కరీంనగర్ పరిధిలో బీఆర్ఎస్ అవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు హడావిడి కనిబడింది. కానీ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఊహించని షాక్ తగిలింది. అప్పటి నుంచి వరుసగా అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గట్టి షాక్ తగిలింది. అయితే, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిందుకు ప్రయత్నం చేసింది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్ బరిలోకి దిగారు. రెండు నెలల పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఖచ్చితంగా గెలువలనే పట్టుదలతో ముందుకు సాగారు. బిజేపీ నుంచి బండి సంజయ్, కాంగ్రెస్ నుంచి రాజేంద్రరావు పోటీ చేశారు. అయితే పోలింగ్ తమకు అనుకూలంగా లేదని నేతల్లో చర్చ సాగినట్లు తెలుస్తోంది. దీంతో ముఖ్య నేతలు ఈ విషయం గురించి పెద్దగా చర్చించడంలేదు. వినోద్ కుమార్ కూడా పూర్తిగా పోలీంగ్‌పై సమీక్ష నిర్వహించేందుకు విముఖత చూపినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు.. బలమైన నేతలు ఉన్నప్పటికీ గట్టిగా పోటీ ఇవ్వలేకపోయామనే భావన వ్యక్తమైంది.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ స్థానాలు ఉంటే.. సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాల్లోనే, బీఆర్ఎస్‌కి అనుకూలంగా ఓట్లు పడ్డాయి. మిగతా ఐదు



నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదని తెలుస్తోంది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కరీంనగర్ అసెంబ్లీలో కూడా అనుకున్న స్థాయిలో ఓట్లు బీఆర్ఎస్‌కి రాలేదనే చర్చ సాగింది.

పోలింగ్‌కు ముందు చొప్పదండి, సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, హుంజారాబాద్లో మెజారిటి ఓట్లు వస్తాయని నేతలు భావించారు. అందుకు విరుద్ధంగా పోలింగ్ సరళి కనబడింది. హుస్నాబాద్లో, కాంగ్రెస్, బిజెపీ మధ్యనే గట్టి పోటీ నెలకొంది. అదే విధంగా, మానకొండూరు, చొప్పదండిలో బిజెపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోరు కనబడింది. దీంతో అనుకున్న స్థాయిలో బీఆర్ఎస్‌కు ఓట్లు రాలేదని నేతల్లో అభిప్రాయం ఏర్పాడినట్లు చర్చ జరుగుతోంది. దీంతో ఎన్నికల తర్వాత నుంచి ముఖ్య నేతలంతా సైలెంట్ అయ్యారు. అయితే సైలెంట్ ఓట్లు తమను గట్టెక్కిస్తాయనే ధీమాతో ఉన్నారు. వినోద్ కుమార్ కూడా మీడియా చిట్ చాట్‌లో మోదీ వేవ్ కనబడిందని ప్రస్తావించారు. అయితే పోరాటం చేసే బీఆర్ఎస్‌కి ప్రజల మద్దతు ఉందని చెబుతున్నారు. ఇక్కడ త్రిముఖ పోరు ఉండటంతో తమకే లాభం జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు ధీమాతో ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించాం: రేవంత్

**- నాలుగు కోట్ల ప్రజలకు ఇది సంతోషకరమైన వార్త - సోనియాగాంధీని హాజరుకావడంపై సిఎంగా, పిసిసి అధ్యక్షుడిగా సోనియాకు ధన్యవాదాలు తెలుపుతున్నా - ఢిల్లీలో విలేకరులతో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్:** తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీతో భేటీ అయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసి వేణుగోపాల్‌ను సైతం ఈ వేడుకలకు ఆహ్వానించినట్టు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆమెను ముఖ్య అతిథిగా పిలవాలని ఇప్పటికే తెలంగాణ కేబినెట్ తీర్మానించిందని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఈ వేడుకలకు సోనియా గాంధీ తప్పకుండా వస్తారని ఆయన తెలిపారు.నాలుగు కోట్ల ప్రజలకు ఇది సంతోషకరమైన వార్త అని, సోనియాగాంధీ రాక కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తుందన్నారు. ప్రజాపాలనలో జరుపుకుంటున్న రాష్ట్ర అవతరణ

మిగతా 2లో

# కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో ఏనాడు పూజలను అడ్డుకోలేదు

◆ ఇండియా కూటమి అధికారాల్లోకి రాగానే ఇంటి పెద్ద ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తాం

◆ దేశవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య బీమా అమలు చేస్తాం

◆ దేశంలో హరిత విప్లవం తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

◆ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, దేశ సంపద ఈ దేశ ప్రజలకే చెందాలి

◆ పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ తన 55 ఏళ్ల పరిపాలనలో ఏనాడు పూజా కార్యక్రమాలను అడ్డుకోలేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని కొట్కపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సభకు ముందు ప్రధాన అతిథిగా విచ్చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు డిప్యూటీ సిఎం స్వాగతం పలికారు. గత వారం రోజులుగా ఫరీద్‌కోట్ లోక్ సభ నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం కోటక్ పుర ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను ఆయన స్థానికంగా మకాం వేసి సమన్వయం చేశారు.కాంగ్రెస్ పేదల కోసం పనిచేస్తుంటే బిజెపి మాత్రం కొద్ది మంది పెద్దల కోసం పనిచేస్తుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ చేస్తామన్నారు. తాము మహిళలను మహారాణులుగా చూస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడు పేదల గురించే ఆలోచన చేస్తుందని, బిజెపి పేదలకు రూపాయి కూడా ఇవ్వలేదు, అదానీ, అంబానీ వంటి కొద్ది మంది పెద్దలకు మాత్రం 16 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, మోడీ 10 ఏళ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం దేశ సంపద పంపిణీ జరగాలి, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతు న్నాయి అదే విధంగా అన్ని చోట్ల రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా కూటమి స్పష్టం చేసిందన్నారు. మేం పేదల కోసం ఎప్పుడు పథకాలు ప్రకటించిన బిజెపి వారు మమ్ములను విమర్శిస్తూనే ఉంటారని తెలిపారు. యుపిఎ హయాంలో ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత, రూరల్ హెల్త్ మిషన్, భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ చేసినప్పుడు సైతం వారు విమర్శించారని గుర్తు చేశారు. ప్రాణాలు లెక్కచేయకుండా సరిహద్దుల్లో కాపలాకాస్తున్న వీర జవాన్ల స్థాయిని మోడీ ప్రభుత్వం కార్మికుల స్థాయికి దిగజార్చిందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తుందని ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఆరోగ్య భీమాకు సంబంధించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.

# విపక్షాలవి గాలి మాటలు-ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** విపక్షాల నుంచి గత 24 సంవత్సరాలుగా తనపై వస్తోన్న దుర్భాషలు వింటూనే ఉన్నానని.. చివరకు ఆ గాలి మాటలను పట్టించుకోవడం లేదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇప్పటివరకు 101 సార్లు విపక్షాలు తనను దుర్భాషలాడాయని పార్లమెంట్ సభ్యుడొకరు లెక్కించి చెప్పారన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకపోయినా ఆ ప్రతిపక్ష నేతల ప్రవర్తన అలాగే ఉంటుందని దుయ్యబట్టారు. నిరాశలో ఉన్నవారికి దూషించడం ఒక స్వభావంగా మారిపోయిందని మండిపడ్డారు.చివరి దశపోలింగ్ ముందు మీడియాతో మాట్లాడుతూ, తమను అణచివేసేందుకు కేంద్రం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ వస్తోన్న విమర్శలపై స్పందిస్తూ, . "అందుకు నిదర్శనం ఏంటని చెత్తను విసిరే వ్యక్తిని అడగండి. నేను ఆ చెత్తను ఎరువుగా మార్చి, ఈ దేశం కోసం మంచి ఉత్పత్తులను అందిస్తాను. పదేళ్లపాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో కేవలం రూ.34 లక్షలనే స్వాధీనం చేసుకున్నారు. కానీ గత 10 ఏళ్ల కాలంలో రూ.2,200కోట్లను ఈడీ సీజ్ చేసింది. దేశానికి అన్నికోట్ల రూపాయాలను వెనక్కి తెచ్చిన వ్యక్తిని గౌరవించాలి.. నిందించకూడదు. ఆ డబ్బును దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడిన తర్వాత అరుస్తుంటాడు. మా ప్రభుత్వం అవినీతిని ఏమాత్రం ఉపేక్షించదు" అని స్పష్టం చేశారు.ఎవరు జైలుకు వెళ్లాలో మోదీ నిర్ణయిస్తారని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.."ఇలాంటి వ్యక్తులు ఈ దేశ రాజ్యాంగం, చట్టంపై అవగాహన పెంచుకోవాలి. నేను ఎవరికి ఏమీ చెప్పనవసరం లేదు" అని చురకలు అంటించారు.అలాగే పశ్చిమ బెంగాల్‌లో పార్టీ ప్రదర్శన గురించి ప్రస్తావించారు. "బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అస్తిత్వం కోసం



పోరాడుతోంది. ఈసారి మేం అక్కడ మంచి పనితీరు ప్రదర్శిస్తాం. అక్కడ హత్యలు, దాడులు సర్వసాధారణంగా మారాయి. ఎన్నికల ముందు భాజపా కార్యకర్తలను జైళ్లలో బంధిస్తున్నారు. ఇన్ని అకృత్యాల మధ్య.. ప్రజలు ధైర్యంగా బయటకు వచ్చి ఓటేస్తున్నారు' అని అన్నారు.ప్రతిపక్షాలు తనపై చేస్తున్న వివిధ రాఓపణలను చెత్తగా అభివర్ణించిన

మిగతా 2లో

# ఎక్సైజ్ పాలసీ ప్రకారం, బేవరేజ్ కార్పొరేషన్

**- 'సోమ్' డిస్టిలరీస్‌తో పాటు ఇతర కంపెనీలకు అనుమతి ఇచ్చింది**

**- ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదు**

**- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**హైదరాబాద్:** ఎక్సైజ్ పాలసీ ప్రకారం, బేవరేజ్ కార్పొరేషన్ 'సోమ్' డిస్టిలరీస్‌తో పాటు ఇతర కంపెనీలకు మద్యం సరఫరాకు అనుమతులిచ్చారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని ఆయన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నాలుగు సంవత్సరాల క్రితం కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020-,21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీరు బ్రాండ్ల కంపెనీలకు, 2021-, 22లో 75 లిక్కర్ బ్రాండ్లు, 8 బీరు బ్రాండ్ల కంపెనీలకు, 2022,- 23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీరు బ్రాండ్ల కంపెనీలకు, 2023, 24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీరు బ్రాండ్ల కంపెనీలకు అనుమతులు ఇచ్చిందని ఆయన తెలిపారు. గతంలో కూడా బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త మద్యం కంపెనీలకు ఇలాగే అనుమతులు ఇచ్చిందని, దాని ప్రకారమే తాము అనుమతులు ఇచ్చామని, దురుద్దేశపూర్వకంగా కొన్ని వార్త పత్రికలు తప్పుడు వార్తలను ప్రచురించాయని ఆయన వెల్లడించారు.97.44 శాతం విదేశీ కంపెనీలే%మొత్తం ఐఎంఎఫ్ఎల్/బీర్ల తయారీ, సప్లయ్‌లో 97.44 శాతం విదేశీ కంపెనీలే ఆక్రమించాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు మన దేశానికి చెందిన సోమ్ డిస్టలరీకి మద్యం సరఫరాకు అనుమతులు ఇవ్వడాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని కూడా బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని, ఇలాంటి అసంబద్ధమైన దుష్ప్రచారాలను ప్రచారం చేయడం మానుకోవాలని మంత్రి జూపల్లి కోరారు.

# ఇక మోడీ ప్రధాని కాలేరు.. ఇది నా గ్యారెంటీ

**వారణాసి:** నరేంద్ర మోడీ తదుపరి ప్రధాన మంత్రి కారని, ఇది తతాను ఇస్తున్న గ్యారెంటీ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ప్రకటించారు. ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తూ మరోసారి పోటీ చేస్తున్న వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన ఒక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇక్కడ పోటీ ప్రధాన మంత్రి అభ్యర్థికి, కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌కు మధ్య ఉందని, అందుకే మోడీ తిరిగి ప్రధాని కాలేరని అన్నారు. తాను గ్యారెంటీగా చెబుతున్నానని, జూన్ 4 తర్వాత ఈ దేశానికి నరేంద్ర మోడీ ప్రధాని కాలేరని రాహుల్ జోస్యం చెప్పారురు అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉందని, అయితే అజయ్ రాయ్ విజేతగా నిలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూడా ప్రసంగించారు. జూన్ 1న ఏడవ దశ ఎన్నికలలో వారణాసిలో పోలింగ్ జరగనున్నది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.



# విపక్షాలవి గాలి మాటలు-ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో 400కి పైగా సీట్లను ఎన్‌డిఎ కూటమి గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ జూన్ 1న జరిగే చివరి దశ ఎన్నికల తర్వాత కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలకు ఈ చివరి దశ ఎన్నికలతో కథ సమాప్తమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికలలో రిజర్వేషన్లను తెరపైకి తీసుకువచ్చిన ప్రతిపక్షాలపై ఆయన మండిపడ్డారు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి వర్గాలు ప్రతిపక్షాలను కొన్ని పార్టీలు దశాబ్దాలుగా లూటీ చేశాయని ఆరోపించారు. రాత్రికిరాత్రే విద్యా సంస్థలను మైనారిటీ సంస్థలుగా ప్రతిపక్షాలు మార్చాయని ఆయన ఆరోపించారు. వెనుకబడిన తరగతులకు తాము సానుభూతిపరులమని చెప్పుకునే ప్రతిపక్షాలు నిజానికి దళితులు, గిరిజనులకు బద్ధ శత్రువులని ఆయన ఆరోపించారు. జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీని ఉదహరిస్తూ ఆ యూనివర్సిటీకి మైనారిటీ హోదా ఇచ్చి అక్కడ రిజర్వేషన్లను అంతం చేశాయని ఆయన చెప్పారు. అదే విధంగా దేశవ్యాప్తంగా దాదాపు 10,000 యూనివర్సిటీలు ఉన్నాయని, అక్కడ ఎస్‌సి, ఎస్‌టిల నుంచి రిజర్వేషన్ల హక్కును లాక్కున్నాయని ఆయన చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాజ్యాంగ స్ఫూర్తిని అతిక్రమించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్రలు స్పష్టంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మైనారిటీ కోటా ఇవ్వడం ద్వారా తన ఓటు బ్యాంకును సంతృప్తి పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ తరాలను నాశనం చేస్తోందని ఆయన ఆరోపించారు. దళితులు, ఎస్‌సిలు, ఓబిసి సోదర సోదరీమణుల కోసం పోరాడవలసిన బాధ్యత తనపైన ఉందని ఆయన స్పష్ట చేశారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను నిలిపివేస్తుందా అన్న ప్రశ్నకు కాంగ్రెస్ ఇప్పటికే ఆ పాపాన్ని మూటగట్టుకుందని, అందుకే అసత్యాలు ప్రచారం చేస్తున్నదని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓబిసి సర్టిఫికెట్లను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పు గురించి ప్రశ్నించగా ముస్లింలకు చెందిన అన్ని కులాలను ఓబిసిలుగా రాత్రికి రాత్రే మార్చేశారని ఆయన ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్‌లో జరిగిన మోసాన్ని హైకోర్టు బట్టబయలు చేసినప్పటికీ న్యాయవ్యవస్థను సైతం ప్రతిపక్షం తిడుతోందని ఆయన విమర్శించారు. జైలుకు ఎవరు వెళ్లాలో ప్రధాని నిర్ణయిస్తారన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా అలా మాట్లాడేవారు భారత రాజ్యాంగాన్ని చదివితే మంచిదని మోడీ ఎద్దేవా చేశారు. అలా మాట్లాడేవారికి తాను ఏమి చెప్పగలనని ఆయన అన్నారు. తనను ఏ తిట్లు తాకవని ఆయన చెప్పారు. నిరాశానిస్పృహల్లో ఉన్న ప్రతిపక్షాల నాయకులు దుర్భాషను ఉపయోగించడాన్ని అలవాటుగా చేసుకున్నారని ప్రధాని విమర్శించారు. ప్రతిపక్షాలు తనపైన చేస్తున్న వేర్వేరు ఆరోపణలను చెత్తగా అభివర్ణించిన మోడీ ఆ చెత్తలో నుంచి ఎరువులు సృష్టించి దేశానికి మంచి చేస్తానని వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్‌లో ఈసారి రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేసిన వారికి, ప్రపంచానికి కశ్మీరీలు గొప్ప సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఈ లోక్ సభ ఎన్నికల సందర్భంగా కశ్మీర్‌లో గత 40 ఏళ్లల్లో ఎన్నడూ చూడని విధంగా గరిష్ఠ స్థాయిలో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ పరిణామంపై మోదీ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. "దేశంలో ఏ పనిచేయాలన్నా ప్రభుత్వం ఓ వ్యూహంతో, ప్రణాళికతో రంగంలోకి దిగుతుంది. దేశ న్యాయ వ్యవస్థకు నేను చెప్పదలుచుకున్నది ఇదే. సమస్యల పరిష్కారానికి ఓ ప్రణాళిక ఆధారంగా పనిచేయాలి. కొన్ని సార్లు అక్కడ ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చింది. దీనిపై కొన్ని ఎన్‌జీవోలు కోర్టుకు వెళ్లాయి. అప్పట్లో ఇదో పెద్ద ఇష్యూగా మారింది. కానీ స్థానికులు తమ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు గత ఐదేళ్లుగా నిరంతరంగా అందుబాటులో ఉన్నాయని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి ఎన్‌జీవోల నుంచి దేశాన్ని కాపాడాలి. గొప్ప లక్ష్యం దిశగా ప్రయాణంలో తొలుత కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి" అని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 అనేది ఓ నాలుగైదు కుటుంబాల అజెండా అని ప్రధాని వ్యాఖ్యానించారు. అది దేశ ప్రజలు, కశ్మీరీల ఎజెండా ఎంతమాత్రం కాదని పేర్కొన్నారు. దేశంతో అనుసంధానమయ్యామన్న భావన కశ్మీరీలలో ఉందని, పోలింగ్ సందర్భంగా ఇది ప్రతిఫలించిందని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఎవరో గెలవాలని ఓటు వేయరని మోదీ అన్నారు. సామాన్యుల ఓటు హక్కు వారికి రాజ్యాంగ స్ఫూర్తిపై ఉన్న నమ్మకానికి ప్రతీక అని అభివర్ణించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించాం: రేవంత్

తొలి వేడులకు రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీని హాజరుకానుండటం పై టిపిసిసి అధ్యక్షుడిగా, తెలంగాణ సిఎంగా తాను ఆమెకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు. సోనియా చేతుల మీదుగా రాష్ట్ర గీతం 'జయ జయహే' ఆవిష్కరణ ఈ వేడుకల్లో భాగంగా సోనియా చేతుల మీదుగా రాష్ట్ర గీతం 'జయ జయహే'ను ఆవిష్కరిస్తున్నట్టు ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని అందరికీ రాష్ట్ర ఆవతరణ వేడుకలను ఆహ్వానిస్తున్నావని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీని సత్కరించబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఆమె రాక కోసం ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ఈ వేడుకలకు ఆహ్వానిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9వ తేదీన ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి గెలుస్తుందన్నారు. ప్రశాంత్ కిషోర్ అన్ని అబద్ధాలే చెబుతున్నారని, కేరళ, తమిళనాడులో బిజెపికి డిపాజిట్ రాదని ఆయన తెలిపారు. మోడీ గ్యారంటీకి వారంటీ అయిపోయిందన్నారు. బిజెపిని ఓడించేందుకు దేశ ప్రజలు సిద్ధమయ్యారని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన వారందరినీ దశాబ్ది వేడుకలకు అధికారికంగా ఆహ్వానిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీతో సమావేశం అనంతరం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... జూన్ 2న జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా సోనియా గాంధీని కోరినట్లు చెప్పారు. వేడుకలకు రానున్న సోనియాకు... పీసీసీ అధ్యక్షుడిగా, సీఎంగాధన్యవాదాలు చెబుతున్నానన్నారు. రాష్ట్రంలోని ప్రముఖులను, ఉద్యమకారులను ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. ప్రజాపాలనలో జరుపుకుంటున్న మొదటి ఉత్సవాలు కాబట్టి ఉద్యమకారులను భాగస్వాములను చేస్తామని తెలిపారు. వారందరికీ సముచిత గౌరవం దక్కుతుందని హామీ ఇచ్చారు. కోదండరాం నేతృత్వంలో జాబితాను తయారు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియాను ఆహ్వానించినట్లు చెప్పారు. సోనియా రాక కోసం కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాయన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజు అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీకి పాకిస్థాన్ గుర్తు వస్తుందని విమర్శించారు. పాకిస్థాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరు వెళ్లారు? అని ప్రశ్నించారు. మోదీ పాక్ ప్రధానిని కౌగిలించుకున్నారన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే... బీజేపీకి పాకిస్థాన్ గుర్తుకు వస్తోందని మండిపడ్డారు. పదేళ్ల దేశ పురోగతిని బీజేపీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలన, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. డిపాజిట్లు రాని చోట మెజారిటీ సీట్లు వస్తాయని బీజేపీ గొప్పగా చెబుతోందని... కానీ మోదీ గ్యారెంటీ వారంటీ ఫినిష్ అయిందన్నారు. బీజేపీ మాటలు వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రజలు బీజేపీని గద్దె దించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. అధికారం మారిన తర్వాత జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు ఎవరు బాధ్యులో తేల్చే క్రమంలో ఫోన్ ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందని పేర్కొన్నారు. జాతీ వ్యతిరేక శక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయవచ్చునని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో నేడు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ విచారణలో తమ ప్రమేయం లేదని వెల్లడించారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని హామీ ఇచ్చారు. అన్నింటికి సీబీఐ విచారణను అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వారి హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన బాధ్యతను అందెశ్రీకి అప్పగించినట్లు చెప్పారు. ఎవరితో సంగీతం సమకూర్చుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరిక పోకడలు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అందుకే రాచరికం ఆనవాళ్లు లేకుండా తెలంగాణ అధికారిక చిహ్నం ఉంటుందన్నారు. సమ్మక్క, సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకు అద్దం పట్టేలా ఈ చిహ్నం ఉంటుందన్నారు. విద్యుత్ కోతలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధాం ఇస్తూ, తెలంగాణలో విద్యుత్ కోతలు లేవని అన్నారు.. విద్యుత్ వినియోగం పెరిగినా లోటు లేకుండా ఇస్తున్నట్లు చెప్పారు.

# కన్యాకుమారిలో ప్రధాని మోడీ ధ్యానం

**- కన్యాకుమారిలో ప్రధాని మోడీ ధ్యానం**
**- 30 నుంచి జూన్ 1 వరకు ధ్యానం**
**- వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద కార్యక్రమం**



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం దేశం అంతటా పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్యాత్మిక యాత్ర కోసం తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలోని ప్రసిద్ధ వివేకానంద రాక్ మెమోరియల్ వద్దకు ఈ నెల 30న చేరుకుంటారు. స్వామి వివేకానంద ధ్యానం చేసిన ప్రదేశంలోనే 73 ఏళ్ల ప్రధాని మోడీ తన బస సమయంలో 24 గంటల పాటు ధ్యానం చేస్తారు. రమణీయమైన వివేకానంద రాక్ మెమోరియల్ దేశం దక్షిణ కొసన కన్యాకుమారి తీరం వద్ద సముద్ర మధ్యలో తమిళ రుషి తిరువళ్వర్ ఏకశిలా విగ్రహం సమీపంలో ఉంది. మూడవ దఫా విజయమే లక్ష్యంగా ఉన్న ప్రధాని మోడీ గురువారం (30) సాయంత్రం కన్యాకుమారికి వచ్చి, జూన్ 1న ఢిల్లీకి తిరిగి బయలుదేరుతారు. ఏడు విడతల లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ జూన్ 1న ముగియనున్నది. వోట్ల లెక్కింపు 4న జరుగుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ముందు ప్రధాని మోడీ కాషాయ దుస్తులతో కేదార్‌నాథ్ సమీపంలోని పవిత్ర గుహలో ధ్యానం చేశారు. ఆనాటి ఆయన ఫోటో బయటకు వచ్చింది కూడా. ఇది ఇలా ఉండగా, ప్రధాని మోడీ ఈ నెలలో ఎన్‌డిటివికి ఇంటర్వ్యూ ఇస్తూ, 'ప్రభంజనం మాకు అనుకూలంగానే ఉన్నది. దాని గురించి నేను చెప్పవలసింది ఏమీ లేదు. మాదే పైచేయి. ప్రతి ఒక్కరికీ అది తెలుసు' అని అన్నారు. ఎన్నికల పరాజయాలు, పలు ఫిరాయింపుల దెబ్బ తగిలిన కాంగ్రెస్ ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగంగా బిజెపిని ఢీకొంటున్నది. తన కొత్త ప్రభుత్వ తొలి 100 రోజుల కోసం ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించే బాధ్యతను తన మంత్రులకు అప్పగించారు. విజయానికి మార్గం అవకాశం, స్థాయి, వేగం, నైపుణ్యంపై దృష్టి కేంద్రీకరించడమే అని ప్రధాని మోడీ ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

# మిజోరామ్‌లో కూలిన స్టోన్ క్వారీ

**- 12 మంది దుర్మరణం శిథిలాల కింద చిక్కుకున్న పలువురు - రేమల్ తుపాను పర్యవసానం**

**ఐజాల్ :** రేమల్ తుపాను ప్రభావంతో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంల మిజోరామ్ ఐజాల్ జిల్లాలోమంగళవారం ఉదయం ఒక స్టోన్ క్వారీ కూలిపోగా 12 మంది దుర్మరణం చెందినట్లు, అనేక మంది అదృశ్యమయ్యారని అధికారులు తెలియజేశారు. ఐజాల్ పట్టణం దక్షిణ శివార్లలోని మెల్థుమ్, హిలిమెన్ మధ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం సుమారు 6 గంటలకు ఈ దుర్ఘటన సంభవించిందని వారు తెలిపారు. 'ఇంత వరకు 12 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా అనేక మంది శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నాం' అని ఐజాల్ డిప్యూటీ కమిషనర్ నజుక్ కుమార్ తెలియజేశారు. 'మరిన్ని మృతదేహాల కోసం చూస్తున్నాం. అక్కడ మొత్తంశిథిలాల తొలగింపు జరిగేంత వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి' అని ఆమె తెలిపారు. విపత్తు ప్రదేశంలో రక్షణ, సహాయ కార్యక్రమాల నిర్వహణకు భారీ వర్షాలు అంతరాయం కలిగిస్తున్నాయని పోలీస్ డైరెక్టర్ జనరల్ (డిజిపి) అనిల్ శుక్లా వెల్లడించారు. వర్షాల వల్ల రాష్ట్రంలోని పలు ఇతర ప్రదేశాల్లో కూడా కొండచరియలు విరిగపడ్డాయని, కనీసం ఇద్దరు వ్యక్తులు 'కొట్టుకుపోయారు' అని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉండగా, హుంథార్ వద్ద ఆరవ నంబర్ జాతీయ రహదారిపై కొండచరియ విరిగిపడడం వల్ల రాష్ట్ర రాజధానికి దేశంలోని తక్కిన ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయని అధికారులు తెలిపారు.

# ప్రజ్వల్ రేవణ్ణ విమానం దిగగానే అరెస్ట్ చేస్తాం: కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర

**- లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ**
**- ప్రస్తుతం జర్మనీలో ఉన్నట్టు వార్తలు**
**- ఈ నెల 31న సిట్ ఎదుట హాజరవుతానంటూ ప్రజ్వల్ వీడియో సందేశం**
**- మే 31న ఏం జరుగుతుందో చూద్దామన్న కర్ణాటక హోంమంత్రి**



**న్యూఢిల్లీ:** లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మే 31న సిట్ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. తాను తప్పకుండా విచారణకు హాజరవుతానని ప్రజ్వల్ రేవణ్ణ ఇటీవల ఓ వీడియోలో వెల్లడించారు. ఓ మహిళ ఫిర్యాదు అనంతరం ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీ పారిపోయినట్టుగా వార్తలు వచ్చాయి. లైంగిక దాడి ఆరోపణలపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. ఈ నేపథ్యంలో, కర్ణాటక హోంమంత్రి డాక్టర్ పరమేశ్వర స్పందించారు. ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్ విషయంలో ఎలాంటి ఆలస్యం చేయబోమని, ఆయన విమానం దిగగానే అరెస్ట్ చేస్తామని పరమేశ్వర వెల్లడించారు. ప్రజ్వల్ రేవణ్ణ భారత్ కు తిరిగి రానున్న క్రమంలో ఆయనను ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేసే విషయం సిట్ చూసుకుంటుందని అన్నారు. "ప్రజ్వల్ రేవణ్ణ ఇటీవల వీడియో విడుదల చేసి తాను భారత్ వస్తున్నట్టు చెప్పారు. మే 31న ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ హోంమంత్రి పరమేశ్వర వ్యాఖ్యానించారు. ప్రజ్వల్ రేవణ్ణ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నాడని, అతడి పత్రాల చెల్లుబాటు మే 31తో ముగుస్తుందని, ఒకవేళ అతడు ఎన్నికల్లో ఓడిపోతే అతడి దౌత్య పాస్ పోర్టును అక్కడి అధికారులు వెంటనే స్వాధీనం చేసుకుంటారని... అప్పుడైనా అతడు తిరిగి రాక తప్పదని హోంమంత్రి పరమేశ్వర వివరించారు. ఇవన్నీ అర్థం చేసుకునే ప్రజ్వల్ రేవణ్ణ భారత్ తిరిగొచ్చేయాలని నిర్ణయించుకుని ఉంటాడని అభిప్రాయపడ్డారు. ఒకవేళ ప్రజ్వల్ రేవణ్ణ భారత్ కు రాకపోతే ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అప్పుడు ఇంటర్ పోల్ రంగంలోకి దిగుతుందని అన్నారు. దీనిపై తాము కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని, ప్రజ్వల్ రేవణ్ణపై వారెంట్, బ్లూ కార్నర్ నోటీసులు కూడా జారీ అయినట్టు వెల్లడించారు.

## కేజ్రీ పిటిషన్ తక్షణ విచారణకు సుప్రీం నో
## బెయిల్ గడువు 7 రోజుల పొడిగింపు కోరిన కేజ్రీవాల్
## తదుపరి ఆదేశాల కోసం సిజెకు నివేదన
## 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపు అభ్యర్థనను తక్షణం విచారించేందుకు సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ మంగళవారం నిరాకరించింది. విచారణ నిమిత్తం పిటిషన్ లిస్టింగ్‌పై తదుపరి ఆదేశాల నిమిత్తం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌కు ఈ పిటిషన్‌ను బెంచ్ నివేదించింది. జూన్ 1న ముగియనున్న తన మధ్యంతర బెయిల్ గడువును వైద్య కారణాలపై ఏడు రోజులు పొడిగించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ కేజ్రీవాల్ కోరారు. లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మార్చి 21న అరెస్టు చేసిన కేజ్రీవాల్‌ను మధ్యంతర బెయిల్‌పై విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఈ నెల 10న ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానికి వీలుగా మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలన్న కేజ్రీ విజ్ఞప్తికి సుప్రీం కోర్టు అంగీకరించింది. కొన్ని వైద్య పరీక్షల కోసం సిఎం కేజ్రీవాల్‌కు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ గడువును పొడిగించాలని ఆయన తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి చేసిన వినతిని వెంటనే పరిశీలించేందుకు న్యాయమూర్తులు జెకె మహేశ్వరి, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం నిరాకరించింది. సింఘ్వి కోర్టులో మాట్లాడుతూ, బెయిల్ పొడిగింపు అభ్యర్థనను బుధవారం విచారణకు లిస్ట్ చేయాలని బెంచ్‌కు విజ్ఞప్తి చేశారు. 'ఇది ఢిల్లీ ముఖ్యమంత్రి వ్యవహారం%డ% ఏడు రోజుల పొడిగింపు మాత్రమే నాకు కావాలి' అని సింఘ్వి అన్నారు. 'దీనిని (అభ్యర్థనను) విన్నాం, రిజర్వ్ చేయడమైంది%డ% ప్రధాన న్యాయమూర్తి ముందు దీనిని ఉంచుదాం. ఆయనను నిర్ణయం తీసుకోనివ్వండి. మేము ప్రధాన న్యాయమూర్తి ముందు దీనిని ఉంచుతాం' అని బెంచ్ తన సమాధానంలో తెలిపింది. ఆప్ చీఫ్‌పై వైద్య పరీక్షలను డాక్టర్లు నిర్వహించిన తరువాత ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు కూడా సింఘ్వి తెలియజేశారు.
కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు ఆమోదించినప్పుడు దీని గురించి ఎందుకు ప్రస్తావించలేదని బెంచ్ ప్రశ్నించింది. 'కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఒక నివేదిక ఇచ్చారు. ఏడు రోజులకు మాత్రమే బెయిల్ పొడిగింపు పిటిషన్ దాఖలు చేయడానికి అందుకే కొంత సమయం పట్టింది' అని ఆయన న్యాయవాది వివరించారు.

## రంజిత్ హత్య కేసులో డే రా చీఫ్ గుర్మీత్ నిర్దోషి
## పంజాబ్ హర్యానా హైకోర్టు తీర్పు



చండీగఢ్ : రంజిత్ సింగ్ హత్య కేసులో డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ దాఖలు చేసిన అప్పీల్‌ను పంజాబ్ హర్యానా హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం అనుమతించింది. ఈ కేసులో తనను దోషిగా నిర్ధారించడాన్ని సవాల్ చేస్తూ గుర్మీత్ రామ్ రహీమ్ దాఖలు చేసిన అప్పీల్‌ను అనుమతిస్తూ న్యాయమూర్తులు సురేశ్వర్ ఠాకూర్, లలిత్ బాత్రాతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వు జారీ చేసింది. వివరణత్మాక ఉత్తర్వు రావలసి ఉంది. 2002లో డేరా మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ హత్యకు రామ్ రహీమ్‌ను, మరి నలుగురిని దోషులుగా నిర్ధారించిన తరువాత పంచ్‌కులలోని ప్రత్యేక సిబిఐ కోర్టు 2021 అక్టోబర్‌లో వారికి జీవిత ఖైదు విధించిన పిమ్మట డేరా చీఫ్ సిబిఐపైన, ఇతర ప్రతివాదులపైన హైకోర్టును ఆశ్రయించారు. సిబిఐ కోర్టు డేరా చీఫ్‌కు రూ. 31 లక్షల జరిమానా కూడా విధించింది. రంజిత్ సింగ్‌ను కురుక్షేత్రలోని అతని స్వస్థలం ఖాన్‌పూర్ కొలియన్ గ్రామంలో 2002 జూలై 10న నలుగురు దుండగులు కాల్చి చంపారు. 2021 డిసెంబర్‌లో రామ్ రహీమ్ అప్పీల్‌ను విచారణకు హైకోర్టు స్వీకరిస్తూ అప్పీల్ పెండింగ్‌లో ఉన్న కాలంలో 50 శాతం జరిమానా వసూలుపై స్టే మంజూరు చేసింది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే28:**తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో బచ్చోడు ఆయా గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్ పిండిపోలు గ్రామం శివారు పాపాయిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నామా ప్రభాకర్,నామా వెంకటయ్య, రేపాల ఉపేంద్ర్,పూజల వెంకన్న,సైదులు తదితరులు పాల్గొని కార్యకర్తలు ప్రజలకు పండ్లు స్వీట్లు పంచారు.తిరుమలాపాలెం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యం లో కార్యక్రమాలు నిర్వహించారు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి పిల్లలకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మల్లీడి రమేష్,మల్లీడి నాగేశ్వరరావు,రమావత్ శ్రీనివాస్,మద్దినేనిని హరనాద్ పర్వత నాగులు,వడ్డూరి వెంకన్న గొర్రెపాటి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా క్రాంతి పథకం వివో ఏ కంచర కుంట్ల పద్మకు నివాళులర్పించిన -ఐకెపి,ఏపీఎం,అలివేలుమంగ మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి సిబ్బంది







**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే28:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలు వారి గూడెం గ్రామానికి చెందిన ఐకెపి వివో ఏ కంచర కుంట్ల పద్మ 50 సంవత్సరాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం అలివేలు మంగ తమ సిబ్బంది తో మృతురాలు కంచర కుంట్ల పద్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గాజుల ఉపేందర్,యలమారెడ్డి అశోక్ రెడ్డి,మద్దికుంట్ల యమునా రెడ్డి,గుగులోత్ నరసింహ,ఇందిర క్రాంతి పథకం వివో ఏ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల సీసీలు కొండబాల సావిత్రి బెల్లం అనిత రేణుక జయపాల్ రవి నీరుడు దేవ సుందర్ వివో ఏలు మేకల కృష్ణవేణి కమ్మ కోమటి రమాదేవి, మెట్టు రాణి గోపోజి ఉపేంద్ర చిట్టెంనోజు జ్యోతి కుసుమ వసంత ఆశ జయ బి.పద్మ నీరుడు,లలిత,ఆశ,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా క్రాంతి పథకం వివో ఏ కంచర కుంట్ల పద్మకు నివాళులర్పించిన -ఐకెపి,ఏపీఎం,అలివేలుమంగ మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి సిబ్బంది



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే28:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలు వారి గూడెం గ్రామానికి చెందిన ఐకెపి వివో ఏ కంచర కుంట్ల పద్మ 50 సంవత్సరాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం అలివేలు మంగ తమ సిబ్బంది తో మృతురాలు కంచర కుంట్ల పద్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గాజుల ఉపేందర్,యలమారెడ్డి అశోక్ రెడ్డి,మద్దికుంట్ల యమునా రెడ్డి,గుగులోత్ నరసింహ,ఇందిర క్రాంతి పథకం వివో ఏ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల సీసీలు కొండబాల సావిత్రి బెల్లం అనిత రేణుక జయపాల్ రవి నీరుడు దేవ సుందర్ వివో ఏలు మేకల కృష్ణవేణి కమ్మ కోమటి రమాదేవి, మెట్టు రాణి గోపోజి ఉపేంద్ర చిట్టెంనోజు జ్యోతి కుసుమ వసంత ఆశ జయ బి.పద్మ నీరుడు,లలిత,ఆశ,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో రైతులకు జీలుగ విత్తనాలు గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలి--ముద్ధసాని సత్యనారాయణ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే28:**మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముద్దసాని సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ పంటల కాలానికి రైతులకు సరిపడా జీలుగ విత్తనాలు సొసైటీలో అందుబాటు లో ఉన్నాయని తెలియజేశారు అదేవిధంగా జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని అంతే కాకుండా గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే28:**జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని సూచనలు చేశారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరిక్షల నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు.మొదటి సారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా,18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన తెలిపారు.డిపార్ట్ మెంట్ అధికారులు పరీక్షల ముందు రోజు పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు పరిశీలించి, నివేదిక సమర్పించాలని అన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరిక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు.జూన్1 నుండి అభ్యర్థుల హాల్ టికెట్స్ టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.అభ్యర్థులు పరిక్షా కేంద్రానికి ఉదయం 9గంటలకే చేరుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులని ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాలులో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు.ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు.హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని,సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్స్,డిపార్ట్మెంట్ అధికారులకు కూడా సెల్ ఫోన్ లు అనుమతి లేదని అన్నారు.అభ్యర్థులకు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.జాన్ బాబు,ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి.రాజకుమార్,జిల్లా అధికారులు ఫ్లైయింగ్ స్కాడ్స్,డిపార్ట్మెంట్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఓట్లను లెక్కించాలి

**-ప్రతిదీ రికార్డు అవుతుంది..**
**చిన్న పొరపాటు జరగొద్దు**
**-కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి**
**-పటిష్టమైన భద్రత కల్పించాలి**
**-ఈసీఐ నిబంధనలను పాటించాలి**
**-ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలి**
**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**కౌంటింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే28:**వచ్చే నెల నాలుగో తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు.సీసీ కెమెరాల ద్వారా కౌంటింగ్ హాల్లో ప్రతిదీ రికార్డు అవుతుందని సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్,అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఆర్వోలు,ఏఆర్వోలు,సీపీలు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ కమీషనర్ అఫ్ పోలీస్ సునీల్ దత్,నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్,వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిఇఓ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ....చిన్న పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని సూచించారు.సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు.ఆయా జిల్లాల్లో కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.నాలుగో తేదీన ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఈవీఎంల ఓట్లు ఒకేసారి లెక్కించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ త్వర త్వరగా చేపట్టాలని అన్నారు.జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఫలితాల ప్రకటన కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.రౌండ్ల వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని సూచించారు.అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ఫలితాలను ప్రకటించాలని పేర్కొన్నారు.తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ల వద్ద మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు.ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అలాగే ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని తెలిపారు.కౌంటింగ్ పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.కౌంటింగ్ హాల్ బయట ఫలితాలు తెలిసేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి నియోజకవర్గం నుంచి ఐదేసి వీవీ ప్యాట్స్ నుంచి ఓటర్ స్లిప్పులను తప్పనిసరి లెక్కించాలని ఆదేశించారు.ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది సెల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు సైతం అనుమతి లేదని పేర్కొన్నారు.పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం సిబ్బంది, ఏజెంట్లను కౌంటింగ్ హాల్లోకి పంపించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన కంప్యూటర్లు,ఇంటర్నెట్, విద్యుత్తు సౌకర్యం ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈవీఎంలను కౌంటింగ్ హాల్ కు తీసుకెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఈవీఎంలు,ఎన్నికల సామాగ్రిని ఒకచోట భద్ర పరచాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో కీలకమైన కౌంటింగ్ సజావుగా సాగేలా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్,జడ్పి సిఇఓ వినోద్,డిఆర్డిఓ సన్యాసయ్య,ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యాంప్రసాద్,జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,డి.ఎం.సివిల్ సప్లయ్స్ శ్రీలత,ఖమ్మం,కల్లూరు, కొత్తగూడెం, అశ్వారావుపేట ఆర్డీవోలు గణేష్,రాజేందర్ గౌడ్, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న దుస్తుల నాణ్యత పనితీరును పరిశీలన




**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే28:** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కుడుతున్న దుస్తులను,పనితీరును అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రేణుకా దేవి చెన్నారావుపేట మండలంలో పర్యవేక్షించడం జరిగింది.పేదల ఆదాయ అభివృద్ధికి ఈ కుట్టు కేంద్రాలు రాబోయే రోజుల్లో మంచి ఆదాయ మార్గాలుగా రావాలంటే నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో దుస్తులను అందించాల్సిన బాధ్యత మన ప్రాజెక్టుపై ఉందని,దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు అదనపు ఆదాయాన్ని అందించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలలో మహిళలకు ఉపాధిని స్త్రీ శక్తి కుట్టు కేంద్రాల ద్వారా అందించడానికి ప్రాజెక్టు ప్రణాళికలు చేస్తుందని, మహిళలకు మరిన్ని నైపుణ్యాలు ఈ రంగంలో పెంచడం జరుగుతుందని,ఈ సందర్భంగా రేణుకా దేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెరఈశ్వర్ మాట్లాడుతూ..మండలం లో నాలుగు క్లస్టర్లలో స్త్రీశక్తి కుట్టు కేంద్రాలు నిర్వహిస్తున్నామని,32 మంది మహిళలు దీని ద్వారా లబ్ధి పొందడానికి ముందుకు వచ్చారని 39 పాఠశాలకు 2135 జతల దుస్తులను అందించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నిరంతరం మండల సిబ్బంది సీసీ లు, గ్రామస్థాయి సిబ్బంది వివోఏ లు, కృషి చేస్తున్నారని ఏపిఎం ఈశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మంజుల, సుజాత, కటయ్య ,శ్రీలత, వివోఏ లు శ్యామ్, కుమార స్వామి, ఆమని, సుధా, హైమా, సుజాత, ప్రభాకర్, ఐలయ్య, రమా,కోమల తదితరులు పాల్గొన్నారు.

## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్






**తోలి, అక్షరం పాపన్నపేట్ మే 28** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల పనులను జూన్ 5 లోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాడు పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ ,పొడిచన్ పల్లి లక్ష్మీ నగర్( బి) ,తమ్మాయి పల్లి ,ఆర్కెల పాఠశాలల్లో జరుగుతున్న విద్యుత్ , తాగునీరు , మరుగుదొడ్ల నిర్మాణాలను, మరమ్మత్తులను పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను పని జరుగుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు వసతులు సమకూరనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల విద్యాధికారి నీలకంఠం ,మండల నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి ,కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్ సీఆర్పీలు మహేశ్వరి ,సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

# గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/ పినపాక,మే28 :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుర్తింపు లేనటువంటి ప్రైవేటు పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనీసం ఎలాంటి సౌకర్యాలు లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా పాఠశాలలు నడుపుతూ, ధనార్జనయ ధీయంగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేవని అన్నారు. కనీసం పాఠశాల చుట్టూ అగ్నిమాపక యంత్రం తిరగడానికి స్థలం లేదన్నారు పాఠశాలకు ఆట స్థలం లేదు జీవో నెంబర్ ఎంఎస్1 ప్రకారం ఏ ఒక్క పాఠశాల నియమ నిబంధనలు పాటించడం లేదని అన్నారు. ఇలాంటి పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. పుస్తకాలు టై బెల్టు అమ్మినట్లయితే అట్టి పాఠశాలల యొక్క గుర్తింపును రద్దు చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమాలను నియమ నిబంధనలు ఇచ్చిందన్నారు. ఈ నిబంధనలు పాటించని పక్షంలో మా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అట్టి పాఠశాలల గుర్తింపు రద్దు అయ్యే వరకు కార్యక్రమం చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, జనగం సాంబశివరావు, రాజం రాకేష్, ధర్మయ్య,జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి జడ్చర్ల కు చెందిన ఇద్దరు చిన్నారులు మృత్యువాత





### -తీవ్ర విషాదంలో కుటుంబ సభ్యులు

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే28:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రములోని మహబుబ్ అలీ చీస్తీ దర్గా కు కందురు చేయడానికి జడ్చర్ల చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్,ఆర్, ఎలక్ట్రానిక్ యజమాని మహ్మద్ మతిన్ కుటుంబ సభ్యులు వెళ్లారు, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, మహబూబ్ అలీ చీస్తీ దర్గా కు కందురు చేయడానికి వెళ్లగా అక్కడే ప్రక్కన ఉన్న బావి వద్దకు ముగ్గురు అన్నదమ్ముల పిల్లలు పురా□న్ (12) మహ్మద్ (10) మరోక బాలుడు ఉన్నాడు, బావిలో ఈతకు వెళ్లి అదుపు తప్పి పడిపోయారు, మహ్మద్ మతిన్, అతని పెద్ద సోదరుడు రెహ్మత్ కుమారుడు అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు,మరో బాలుడిని కుటుంబ సభ్యులు కాపాడి నట్లు తెలిసింది, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు మరణించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే28:**మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జడ్చర్ల ఎన్టీఆర్ అభిమాన సంఘం, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల నేతాజీ చౌరస్తాలో మహానటుడు,పేద ప్రజల ఆశాజ్యోతి, యుగ పురుషుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా అభిమానులు చిత్ర పటానికి పూలమాల ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆ మహానటుని సేవలను స్మరించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుంకసారి రమేష్,వెంక టయ్య మేస్త్రి,పరమటయ్య,వెంకటరమణ మేస్త్రి,నరేందర్, కృష్ణ,జావీద్,శేఖర్,కేశవులు,మధు,కుమార్,శ్రీకాంత్,వినయ్ ౦,కృష్ణయ్య, శేఖర్ అభిమానులు పాల్గొన్నారు.

# కండిషన్స్ అప్లై.. ఎక్కడైనా మిత్రులే.. కానీ, ఇక్కడ మాత్రం కాదు.. దేశ రాజకీయాల్లో సరికొత్త స్నేహం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, భారతీయ జనతా పార్టీ ని గద్దె దించడమే వారి ఉమ్మడి లక్ష్యం. అందుకే విబేధాలు పక్కనపెట్టి మరీ ఏకతాటిపైకి వచ్చారు. భారతదేశానికి ఉన్న ఆంగ్లనామం % అని వచ్చేలా ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ అంటూ తమ కూటమికి నామకరణం చేశారు. చాలా వేదికలపై కూటమి పార్టీల నేతలంతా చేతులు కలిపి ఐక్యతను చాటే ప్రయత్నం చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, భారతీయ జనతా పార్టీ ని గద్దె దించడమే వారి ఉమ్మడి లక్ష్యం. అందుకే విబేధాలు పక్కనపెట్టి మరీ ఏకతాటిపైకి వచ్చారు. భారతదేశానికి ఉన్న ఆంగ్లనామం అని వచ్చేలా ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ అంటూ తమ కూటమికి నామకరణం చేశారు. చాలా వేదికలపై కూటమి పార్టీల నేతలంతా చేతులు కలిపి ఐక్యతను చాటే ప్రయత్నం చేశారు. ఎన్నికల రాజకీయాల్లో ఒక్క ఓటుతో నేతలు, పార్టీల భవితవ్యం తలకిందులయ్యే పరిస్థితుల్లో ఇదంతా చూసిన ఎవరికైనా సరే.. విపక్షాల ఓట్లన్నీ కలిస్తే ఇక కమలదళానికి కష్టకాలమే అన్న అభిప్రాయం కలిగింది. ఎందుకంటే 2019 సార్వత్రిక ఎన్నికల్లో 543 సీట్లున్న లోక్‌సభలో సొంతంగానే 303 సీట్లు గెలుపొందగలిగిన బీజేపీ.. దేశవ్యాప్తంగా సాధించిన ఓట్లు కనీసం సగానికి దగ్గరగా కూడా లేవు. కేవలం 37.36% ఓట్లతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ సహా మరికొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో కనీసం ఖాతా కూడా తెరవకుండానే బీజేపీ ఈ సీట్లు సాధించింది. అంటే బీజేపీకి ఓటేయని ప్రజలు 60 శాతానికి పైగానే ఉన్నారని ఈ గణాంకాలు చెబుతున్నాయి. కాకపోతే వారంతా వేర్వేరు పార్టీలకు ఓట్లేయడం వల్ల వ్యతిరేక ఓటు చీలిపోయి బీజేపీ ఇంత భారీ విజయం నమోదు చేసిందని చూసేవారికి ఎవరికైనా అర్థమవుతుంది. నాడు చీలిపోయిన వ్యతిరేక ఓట్లను ఒక గంప కిందకు తీసుకొస్తే చాలు బీజేపీ ఖేల్ ఖతం అన్నది విపక్ష పార్టీల ఆలోచన. ఆ క్రమంలోనే 30కి పైగా పార్టీలతో విపక్ష కూటమి ఏర్పడింది. ఇదంతా అందరికీ తెలిసిన కథే. కానీ అసలు ట్విస్టులు ఆ తర్వాతే మొదలయ్యాయి.విపక్ష కూటమి పార్టీల్లో కాంగ్రెస్ కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు –తృణమూల్ కాంగ్రెస్ తృణమూల్ కాంగ్రెస్ కాంగ్రెస్ మధ్య ఆయా రాష్ట్రాల్లో నెలకొన్న రాజకీయ వైరం గురించి దేశమంతటా తెలుసు. దేశమంతా కలిసి పోటీ చేస్తున్న కాంగ్రెస్ %–% కమ్యూనిస్టులు కేరళలో మాత్రం బద్ధ శత్రువుల్లా వ్యవహరించారు. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ అప్రకటిత ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీ పోటీ చేసిన వాయనాడ్‌లోనే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తన సతీమణి అన్నీ రాజాను బరిలోకి దించారు. ఉమ్మడిగా ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు, ఆరోపణలు చేసినా.. కేరళలో ప్రధానంగా పోటీ కాంగ్రెస్ %–% కమ్యూనిస్టుల మధ్యనే ఉంది కాబట్టి ఎన్నికల సమయంలో పరస్పర విమర్శలు, దూషణలు కూడా తప్పలేదు.ఇక పశ్చిమ బెంగాల్ విషయానికొస్తే.. అప్పటి వరకు కూటమిలో చురుకైన పాత్ర పోషించిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ.. తీరా ఎన్నికలు సమీపించేసరికి ప్లేటు ఫిరాయించారు. ఇంకా చెప్పాలంటే.. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర బెంగాల్‌లోకి ప్రవేశించే సమయానికే కాంగ్రెస్ %–% టీఎంసీ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చలు మొదలయ్యాక.. కాంగ్రెస్ కోరినన్ని సీట్లు ఇవ్వడం కుదరదంటూ మమత తేల్చి చెప్పారు. బెంగాల్‌లో తాము ఒంటరిగానే పోటీ చేస్తున్నామంటూ ప్రకటన కూడా ఇచ్చేశారు.



దాంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ఓవైపు, టీఎంసీ ఇంకోవైపు, ఈ రెండింటికి మధ్యన కాంగ్రెస్–కమ్యూనిస్టులు కలిసి మూడోవైపు అన్నట్టుగా ఎన్నికల్లో ముక్కోణపు పోటీకి తెరలేపి తలపడ్డాయి. అయితే ప్రధాన పోటీ మాత్రం బీజేపీ – టీఎంసీ మధ్యనే సాగిందన్నది అందరికీ తెలిసిన విషయమే. మమత బెనర్జీకి బలమైన ఓటుబ్యాంకుగా ఉన్న ముస్లింలలో కాంగ్రెస్–కమ్యూనిస్టుల కూటమి చీల్చే ప్రతి ఓటూ పరోక్షంగా బీజేపీకి ప్రయోజనం కల్గించేదే. రెండు పిల్లుల తగువులాట తీర్చిన కోతి లాభపడ్డ చందంగా ఎక్కడైనా మిత్రులే కానీ ఇక్కడ మిత్రులు కాదు అన్న రీతిలో విపక్ష కూటమి భాగస్వాముల మధ్య నెలకొన్న అనైక్యత ఎంతో కొంత బీజేపీకి లాభించింది.దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే 6 దశలు పూర్తయి, చివరి విడత కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్, కమ్యూనిస్టుల మాదిరిగానే ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఎక్కడైనా స్నేహితులమే.. ఇక్కడ కాదు అన్నట్టుగా వ్యవహరించింది. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఈ పార్టీ.. దేశమంతటా కాంగ్రెస్‌తో పొత్తుకు సై అంది.. కానీ పంజాబ్‌లో మాత్రం నై చెప్పి, ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరించింది. ఢిల్లీ, గుజరాత్, గోవా, అస్సాం, హర్యానా రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడిన ఆప్, కాంగ్రెస్ పార్టీలు.. పంజాబ్‌లో పరస్పరం తలపడుతున్నాయి.

ఢిల్లీలో ఏకంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా పొత్తుల్లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సోమ్‌నాథ్ భారతికి ఓటేశారు. తద్వారా ఒక బలమైన సందేశాన్ని దేశమంతటా చాటాలని చూశారు. కానీ 6వ విడత పోలింగ్ ముగిసిన మరుక్షణమే ఈ రెండు పార్టీలు మాటల యుద్ధం మొదలుపెట్టాయి. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ జలంధర్ అభ్యర్థి చరణ్‌జీత్ సింగ్ చన్నీ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై విరుచుకుపడ్డారు. సోమవారం జలంధర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన చన్నీ, నిరుపేద మహిళలకు రూ.1,000 పంటలపై రూ.20,000 వార్షికాదాయం సహా పంజాబ్ ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలను అమలు చేయడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డ్రగ్స్ విష సంస్కృతి నుంచి విముక్తి కల్పిస్తూ అవినీతిరహితంగా, పారదర్శకంగా పాలన అందించాల్సిన పార్టీ.. అక్రమ మైనింగులో కూరుకుని వేల కోట్ల దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు.ఈ తరహా పరిస్థితిని కమలదళం నేతలు ముందు నుంచీ ఊహిస్తూనే ఉన్నారు. ఎందుకంటే.. కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీయే ఉన్నప్పటికీ, బీజేపీ కంటే ఎక్కువ నష్టం కల్గిస్తున్నది మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీయే. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పర భిన్నమైన సిద్ధాంతాలతో భిన్నమైన ఓటుబ్యాంకులు కలిగి ఉన్నాయి. అయితే సెక్యులర్ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ ఓటుబ్యాంకును కాజేస్తూ అధికారాన్ని హస్తగతం చేసుకుంటోంది. ఢిల్లీలో, పంజాబ్‌లో అప్పటి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గద్దె దించి మరీ అధికారంలోకి వచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరిస్తున్న ప్రతి చోటా కాంగ్రెస్ ఆ మేరకు నష్టపోతోంది. అంటే కాంగ్రెస్ ఓటుబ్యాంకులోకి ఆమ్ ఆద్మీ పార్టీ చొరబడి, ఆక్రమించుకుంటోందని అర్థమవుతోంది.మొత్తంగా రోజుకో మాట, రాష్ట్రానికొక నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్న ప్రతిపక్ష కూటమిలోని పార్టీలు ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయాయి. ఉమ్మడిగా మోదీని ఎదుర్కోవాలన్న ఉద్దేశాన్ని ప్రదర్శించడమే తప్ప ఆచరణలో అమలు చేయలేకపోయాయి. ఇదంతా ఒకెత్తయితే.. మోదీని దించడమే ఎజెండాగా జనాల్లోకి వెళ్లిన ప్రతిపక్షాల్లో కాంగ్రెస్ మాత్రమే తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పగల్గుతోంది కానీ మిగతా పార్టీలకు ఒక ప్రత్యేక మేనిఫెస్టో అంటూ ఏమీ కనిపించలేదు. ఇలా విపక్ష కూటమి పార్టీల స్నేహం షరతులు వర్తిస్తాయి అని చెబుతోంది.

# గుడుంబా స్థావరాలపై దాడి



**తొలి అక్షరం/పినపాక,మే28 :** పినపాక మండలం దుగినేపల్లి గ్రామంలో మణుగూరు ఎక్సైజ్ వారు ఏడున్నబయ్యారం పోలీసులు కలసి నాటు సారా దాడులు నిర్వహించగా అట్టి దాడులలో 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, నాటు సారా కాస్తున్న మాలోత్ బుజ్జి అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, సదరు మహిళను విచారించగా తను పోలిశెట్టి నాగమణి అనే మహిళ దగ్గర నాటు సార తయారీకి అవసరమైన బెల్లం పట్టికను కొనుగోలు చేశాను అని చెప్పగా సదరు మహిళపై కూడా కేసు నమోదు చేయడం జరిగినది.తదుపరి గ్రామంలో నాటు సారా వలన జరిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి నాటు సారా తయారుచేసినా, అమ్మినా నాటు సార తయారీకి అవసరమైన బెల్లం పట్టికను విక్రయించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

ఇట్టి బైండోవర్ను ఉల్లంఘించిన లక్ష రూపాయలు జరిమానా విధించటం జరుగుతుంది. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ఎం కిషోర్ బాబు, ఏడున్న బయ్యారం పోలీస్ ఎస్సై టి వెంకటప్పయ్య వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/పినపాక,మే 28:**పినపాక నియోజకవర్గం పినపాక మండలం జానంపేటలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి గ్రామ నాయకుల అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు చందా మధు హాజరై అన్నగారికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తప్పకుండా కోలుకుంటుందని ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం ఖాయమని దాని ద్వారా తెలంగాణలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని, ఎవరు అధైర్య పడద్దని అన్నగారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు ఎక్కడున్నా తెలుగుదేశం పార్టీని కాపాడుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పినపాక మండల ప్రధాన కార్యదర్శి ధర్మరాజుల శంకర్, సీనియర్ నాయకులు వెంకన్న చౌదరి, తెలుగు యువత ప్రశాంత్ గ్రామ నాయకులు ఇట్టి ప్రతాపరెడ్డి, సీనియర్ సిటిజన్ కృష్ణమూర్తి, శ్రీనివాస్, శ్రీరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వవహించిన ప్రజ్వల్ ఎఫ్పిసిఎల్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే28:**పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో రైతులకు నేల పునరుత్పాదక వ్యవసాయ విధానంలో భాగంగా ప్రజ్వల్ ఎఫ్పిసిఎల్ వారు నిర్వహిస్తున్నటువంటి రైతు అవగాహన కార్యక్రమంలో పి యు మేనేజర్ హిమ వర్షిని మాట్లాడుతూ రైతులందరూ నేల ఆరోగ్యం, జీవవైవిధ్యం ,మరియు సుస్థిరతకు ప్రాధాన్యతను ఇచ్చే వ్యవసాయ విధానాన్ని కలిగి ఉండాలని అన్నారు అందుకు రైతులందరూ నవధాన్యాలు తమ పంట పొలాలలో పచ్చి రొట్టె ఎరువులుగా వేసుకోవాలన్నారు అంతేకాకుండా రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పాటించాలని చెప్పడం జరిగింది ముఖ్యంగా వర్మి కంపోస్టు సిటీ కంపోస్టు చెరువు మట్టి పెంట మట్టి వేసుకోవడం వల్ల భూసారం పెరిగి నేల ఆరోగ్యాన్ని కాపాడిన వారం అవుతాము అంతేకాకుండా భవిష్యత్ తరాలకి మంచి భూమిని అందించగలుగుతాము ఈ యొక్క సేంద్రియ విధానంలో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు స్కైలాబ్ బాబు, వెంకటలక్ష్మి, కోమల, మౌలిక, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**తొలి అక్షరం/పాపన్నపెట,మే28:**పాపన్నపేట మండలంలోని మిన్పూర్ తదితర గ్రామాల సబ్ స్టేషన్ పరిధిలోని బుధవారం (29న) ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు, 132 కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల నిమిత్తం, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.కావున వినియోగదారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## ఎడిటోరియల్

### నిర్లక్ష్యానికి భారీ మూల్యం

ప్రాణం పోయాల్సిన ఆసుపత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. పుట్టే బిడ్డ కోసం కలలు కనని, పుట్టిన బిడ్డ ఎదుగుదలను చూడాలని తపన పడని తల్లిదండ్రులు ఎక్కడా కనిపించరు. వారికి చిన్న ముల్లు గుచ్చుకుంటేనే తల్లడిల్లిపోతాం%ౌ%అలాంటిది బూడిదకుప్పలా మారారంటే ఆ తల్లుల, తండ్రుల, కుటుంబాల శోకాన్ని తీర్చగలిగే వారెవరు? అభివృద్ధి నమూనాగా ఊదరగొడుతున్న గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిదిమంది చిన్నారులుసహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం ఘోరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆసుపత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు ఘటనలు యావత్ దేశాన్ని కలచివేశాయి. రాజ్‌కోట్‌లోని టిఆర్‌పి గేమింగ్ జోన్‌లోని మొదటి ఫ్లోర్ పైకప్పునకు వెల్డింగ్ పనులు చేస్తుండగా.. ఆ నిప్పురవ్వలు పెట్రోలు డబ్బాలు లేదా ప్లాస్టిక్ లాంటి వస్తువులపై పడి మంటలు చెలరేగినట్లు సిసి టివి కెమెరాల్లో రికార్డయిన వీడియో ద్వారా తెలుస్తోంది. ఈ ఘటనపై సుమోటాగా విచారించిన గుజరాత్ హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడింది. తగిన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదంటూ రాష్ట్రప్రభుత్వ న్యాయవాది చెప్పడంపై ఆగ్రహించింది. 'మీ పరిధిలో అంత నిర్మాణం వెలిస్తే మీరు కళ్లు మూసుకుని ఉన్నారా? నిద్రపోతున్నారా? గత మూడున్నరేళ్లుగా అక్కడ గేమింగ్ జోన్ నడుస్తుంటే ఆ విషయం మీకు తెలియదా? అగ్నిమాపక అనుమతుల కోసం వారు దరఖాస్తు చేసుకున్నారా? అక్కడికి వెళ్లే వారికి ఇచ్చే టికెట్లపై వినోదం పన్ను (మున్సిపాల్టీకి చెల్లించే పన్ను) వసూలు చేస్తారు. అదైనా మీకు తెలుసా?' అని ప్రశ్నలు కురిపించింది. బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలంటూ మరో న్యాయవాది చేసిన వాదనను కొట్టిపారేస్తూ 'ఎవరు కఠిన చర్యలు చేపడతారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద మాకు నమ్మకం పోయింది. నాలుగేళ్ల క్రితం మేం ఆదేశాలు జారీ చేశాం. వాటి అమలుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చింది. తాజా ఘటనతో కలిపి ఆరు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ప్రాణాలు పోయిన తరువాతే అధికారులు రంగంలోకి దిగుతున్నారు. దీనినిబట్టి ప్రాణాలు పోవాలని కోరుకుంటున్నట్టున్నారు?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఢిల్లీలోని వివేక్ విహార్‌లో ఉన్న బేబీకేర్ న్యూ బార్న్ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ పేలడం నవజాత శిశువుల మరణానికి కారణమని చెబుతున్నారు. ఆ ఆసుపత్రి ఢిల్లీ నర్సింగ్ హోం నమోదు చట్టం కింద నమోదే కాలేదట. దాని యజమాని డాక్టర్ నవీన్‌పై క్రిమినల్ కేసులు సైతం ఉన్నాయి. 2021లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ఈ రెండు ఘటనల్లోనూ ప్రమాదాలను నివారించడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడటానికి అవసరమైన కనీస సదుపాయాలే మృగ్యమయ్యాయి. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలు, సహాయక చర్యలు చేపట్టేందుకు శిక్షణ పొందిన సిబ్బంది లేరు. సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా వీటిని నడపడానికి అనుమతించిన పాలకుల, అధికారుల బాధ్యతా రాహిత్యమే ప్రధాన కారణంగా ఉంటోంది. వీటితోపాటు దేశవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఆక్సిజన్ అందక 2017లో 63 మంది బాలలు మరణించిన ఘటన చర్చనీయాంశమైంది. సర్కారు నిర్లక్ష్యంతో పిల్లల ప్రాణాలు పోతుండటాన్ని తట్టుకోలేక, సొంత సొమ్ముతో 250 ఆక్సిజన్ సిలిండర్లు సమకూర్చిన డాక్టర్ కఫీల్‌ఖాన్‌ను అభినందించపోగా, వేధించిన సంగతి కూడా గుర్తించాల్సిన అంశం. 2021లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో మంటలు చెలరేగి 10 మంది చిన్నారులు ఆహుతయ్యారు. 2018 నాటి ఫిక్కి-పింకర్టన్ అధ్యయనం ప్రకారం మన దేశంలోని పట్టణ ప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. దేశంలోని అగ్నిమాపక మౌలిక సదుపాయాలను ఆధునీకరించాలని 15వ ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. అయినా అడుగు ముందుకుపడింది లేదు.

# పేదరికాన్ని పెంచిన నయా ఉదారవాదం



పేదరికాన్ని పెంచిన నయా ఉదారవాదం
%మీుఎ 28,2024 05:35

ఖీుఎవఎశీశీనిజుఋఖఅశ్రీఔప్థ్ఫ్రాూజూజూశువశ్రీవస్త్రతీఖఎ

%గత మూడు దశాబ్దాలుగా అమలు జరుగుతున్న నయా ఉదారవాద విధానాల ఫలితంగా మూడవ ప్రపంచ దేశాలలోని కోట్లాది మంది ప్రజలు పేదరికం నుంచి బైటపడ్డారంటూ ప్రపంచ బ్యాంకు, ఆ యా ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. మీడియా యావత్తు ఈ ప్రచారంతో హోరెత్తిపోతోంది. 2022-23 నాటికి భారతదేశంలో కేవలం 5 శాతం మంది మాత్రమే పేదలు ఉన్నారని, మన దేశం దాదాపుగా పేదరికం ఏమీలేని దేశంగా మారిందని ఈ ఏడాది మొదట్లో నీతి ఆయోగ్ ప్రకటించింది. ఐతే, ప్రజలు పొందగలుగుతున్న పౌష్టికాహారపు గణాంకాలు మాత్రం గత మూడు దశాబ్దాల కాలంలో ఆకలిగొన్నవారు విపరీతంగా పెరుగుతున్నారని సూచిస్తున్నాయి. కనీస స్థాయిలో అవసరమైన శక్తినిచ్చే ఆహారాన్ని, మాంసకృతులను పొందలేక పోతున్నవారు పట్టణాలలో గాని, గ్రామాలలో గాని మూడింట రెండొంతులకు పైనే ఉన్నారని ఆ వివరాలు సూచిస్తున్నాయి. ఇక 125 దేశాలకు చెందిన ప్రపంచ ఆకలి సూచికలో భారతదేశం 111వ స్థానంలో అట్టడుగున ఉంది. ఆరోగ్యానికి సంబంధించి కొన్ని సూచికలలో మెరుగుదల ఉన్నా, మరికొన్ని క్షీణించాయి.

ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తున్న లెక్కల్ని నిజమని నమ్మేవారు కొందరు 'పేదరికమే తగ్గిపోతున్నప్పుడు ఆకలి పెరుగుతోందని ఎలా చెప్పగలం' అని అడుగుతున్నారు. కాని నిజానికి ఈ ప్రశ్న అటు నుంచి ఇటు అడగాలి. 'ఆకలి పెరుగుతున్నప్పుడు పేదరికం తగ్గిపోయిందని ఎలా చెప్పుకోగలం?

ఆకలికి సంబంధించిన గణాంకాలు నేరుగా సేకరించినవి. వాటిని సరైనవో కావో నిర్ధారించడం కూడా తేలికే. కాని పేదరికం గురించి వేసిన అంచనాలు అలా కాదు. ప్రభుత్వ లెక్కలు తర్క విరుద్ధంగా, పారదర్శకత లేనటువంటి పద్ధతులను అనుసరించి రూపొందించినవి. అందుచేత పేదరికం తగ్గిపోయినట్టు చెప్పుకునే లెక్కలు విశ్వసనీయత లేనివి. ఈ బూటకపు అంచనాల పద్ధతికి ప్రపంచ బ్యాంకు ఆమోదం కూడా ఉంది. అందుకే ఆ సంస్థ కూడా పేదరికం తగ్గిపోయిందంటూ ఆ పలుకులే వల్లిస్తోంది.

ప్రభుత్వం అధికారికంగా అనుసరిస్తున్న పద్ధతులు విశ్వసనీయమైనవి కావు అని ఎలా చెప్పగలుగుతున్నాం? కొన్ని సంవత్సరాలుగా దారిద్ర్యరేఖను నిర్ధారించడంలో తక్కువ అంచనాలు వేయడం జరుగుతోంది. కనీస పౌష్టికాహార స్థాయిని క్రమంగా తగ్గించి వేస్తూ వచ్చారు. పేదరికం స్థాయిని కొలిచే ప్రమాణం స్థిరంగా కొనసాగినప్పుడే కొన్ని సంవత్సరాల కాలంలో పేదరికం తగ్గుతోందా లేక పెరుగుతోందా అన్నది అంచనా సక్రమంగా చేయగలుగుతాం. కాని పేదరికాన్ని కొలిచే ప్రమాణాన్ని కూడా తగ్గించివేస్తూ వుంటే అప్పుడు పేదరికం నిజంగా తగ్గిందో లేక పెరిగిందో నిర్ధారించడం ఎలా సాధ్యం? ఉదాహరణకు ఒక స్కూలులో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు శాతం 55 శాతం నుండి 95 శాతానికి పెరిగిందని ప్రకటించారనుకుందాం. దానిని బట్టి స్కూలు బోధనా సామర్థ్యం అమాంతం పెరిగిపోయిందనుకోలేం. స్కూలులో కనీసం పాసు మార్కులు 50గా ఉన్నది 15కి తగ్గించారనుకుంటే అప్పుడు 95 శాతం ఉత్తీర్ణత నిజమైన అంచనా అవుతుందా! కనీసం పాసు మార్కులను యథాతథంగా 50 దగ్గర కొనసాగించినప్పుడే గత సంవత్సరంతో పోల్చి ఈ ఏడాది ఉత్తీర్ణత పెరిగిందో లేక తగ్గిందో పోల్చి చెప్పగలం.

పై ఉదాహరణలో కనీస ఉత్తీర్ణతకు నిర్దేశించిన మార్కులను తగ్గించినట్టే ప్రభుత్వం కూడా కనీసం అవసరమైన పౌష్టికాహార విలువలను తగ్గించి వేసింది. 1973-74 నాటికి పట్టణాల్లో 2100 క్యాలరీలు, గ్రామాల్లో 2200 క్యాలరీలు తలసరి శక్తినిచ్చే ఆహారం పొందాలన్నది ప్రతి ఒక్కరికీ ప్రమాణంగా నిర్ణయించారు. అంతకు తగ్గితే పౌష్టికాహార లోపం ఉన్నట్టు పరిగణించారు. కాని నాలుగు దశాబ్దాలు గడిచాక చాలా రాష్ట్రాల్లో 1700 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం పొందగలిగితే పౌష్టికాహార లోపం లేనట్టుగా లెక్కించడం అమలులోకి వచ్చింది. టెండూల్కర్ కమిటీ సిఫార్సులు ఆ విధంగా ఉన్నాయి. ఇప్పుడు కూడా నీతి ఆయోగ్ ఆ సిఫార్సులనే ప్రాతిపదికగా తీసుకుంటోంది. ఆహారంలో మాంసకృతులది కూడా ఒక ముఖ్యమైన భాగం. అది మరీ తగ్గిపోతోంది.

2011-12లో గుజరాత్‌లో నెలకు రూ.932 కన్నా తక్కువ తలసరి ఆదాయం కలిగిన వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు లెక్కించారు. ఆ లెక్కన గుజరాత్‌లో ఆ ఏడాది 21.9 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. కాని రూ.932 కనీస తలసరి ఆదాయం ప్రాతిపదికన లెక్కిస్తే తలా 1670 క్యాలరీల శక్తిగల ఆహారం మాత్రమే పొందగలరు. అదే 2200 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం పొందాలంటే నెలకు కనీస ఆదాయం రూ.2000 ఉండాలి. ఆ లెక్కన చూస్తే 2011-12లో గుజరాత్ జనాభాలో 87 శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు తేలింది.

అదే గ్రామీణ పంజాబ్‌లో 7.71 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు ప్రకటించారు. కాని ఆ ప్రాతిపదికన పొందగలుగుతున్నది 1800 క్యాలరీల ఆహారం మాత్రమే. 2200 క్యాలరీల ప్రాతిపదికన లెక్కిస్తే పేదరికం 38 శాతం ఉన్నట్టు తేలింది. 2009లో పుదుచ్చేరి గ్రామీణ ప్రాంతంలో పేదరికం కేవలం 0.2 శాతం (అంటే దాదాపు పేదరికం ఏమీ లేనట్టే అనుకోవాలి) ఉన్నట్టు ప్రకటించారు. అప్పుడు ఉపయోగించిన ప్రమాణాలను బట్టి చూస్తే కనీస పౌష్టిక ఆహార లభ్యత 1040 క్యాలరీలుగా మాత్రమే ఉంది. అది దాదాపు అర్థాకలితో బతకడమే. 2200 క్యాలరీల ప్రమాణం ప్రకారం లెక్కిస్తే పుదుచ్చేరిలో 50 శాతం పేదరిక రేఖకు దిగువన ఉన్నట్టు తేలింది. పుదుచ్చేరిలో తీసుకున్న 1040 క్యాలరీల కనీస ప్రమాణం కన్నా తక్కువ స్థాయి ఆహారం పొందుతున్న వారు ఎవరూ లేరు. ఎందుకంటే అంతకన్నా తక్కువ ఆహారం పొందితే వారు జీవించి వుండడం అసాధ్యం. పట్టణ ప్రాంతాలను పరిశీలించినా ఇదే ధోరణి కనపడుతుంది.

నీతి ఆయోగ్ 2023-24లో దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన కేవలం 5 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. దానికి ప్రాతిపదిక టెండుల్కర్ కమిటీ సిఫార్సులు. ఆ కమిటీ నిర్దేశించిన ప్రమాణాలను 2023-24 నాటి ధరలకు అనుగుణంగా సవరించారు. ఆ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాలలో కనీస తలసరి రోజు ఆదాయం రూ.57, పట్టణ ప్రాంతాలలోనైతే రూ.69 పొందగలిగితే దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నట్టు పరిగణించారు. అందులో ఆహారం నిమిత్తం ఖర్చు కింద గ్రామాల్లో రూ.26.60, పట్టణాల్లో రూ.27.00, ఆహారేతర ఖర్చుల కింద గ్రామాల్లో రూ.30.40, పట్టణాల్లో రూ.42 చొప్పున లెక్కించారు. గ్రామాల్లో ఆహారం నిమిత్తం నిర్దేశించిన ఖర్చు రూ.26.60తో కేవలం 1.3 లీటర్ల మంచి నీరు మాత్రం కొనుక్కోవచ్చు. ఇక ఆహారానికి ఖర్చు చేయడానికి ఏమీ మిగలదు (పేదలు నాజానికి బాటిళ్లలో తాగునీరు కొనరు. ఆహారం కోసం చేసిన కేటాయింపు ఎంత హీనంగా ఉందో చెప్పడానికి మాత్రమే ఈ ఉదాహరణ.) ఇక రోజువారీ ఆహారేతర ఖర్చులు ఉంటే అద్దె, రవాణా ఖర్చు, వైద్యం, నిత్యం ఉపయోగించే ఇతర సరుకులు %-% వంటి అవసరాలను తీర్చడానికి గ్రామాల్లో రూ.30.40, పట్టణాల్లో రోజుకి రూ.42.00 సరిపోతాయని ఎవరైనా అనుకుంటే వాళ్లు వాస్తవికతతో బొత్తిగా సంబంధం లేకుండాపోయిన వారై వుండాలి. కాని మన అధికారిక అంచనాలు రూపొందించిన వారు ఆ బాపతే. పేదరిక ప్రమాణాలుగా వారు పరిగణిస్తున్నవి నిజానికి నిష్ట దరిద్రానికి, అర్థాకలితో చస్తూ బతుకుతున్నవారికి వర్తించే ప్రమాణాలు. గ్రామాల్లో 6.6 శాతం, పట్టణాల్లో 1.6 శాతం జనాభా నేడు మనుషులుగా బతకలేని హీనస్థితిలో కొనఊపిరులతో ఉన్నారు. ఈ రెండింటి సగటు 5 శాతం అయింది. దానిని నీతి ఆయోగ్ దారిద్ర్యరేఖ అని అంటోంది. కనీస పౌష్టికాహారం పొందగలిగే స్థాయి దీనికన్నా కనీసం రెండున్నర, మూడు రెట్లు ఉంటుంది. రాబోయే రెండు, మూడేళ్లలో దారిద్ర్యమే లేకుండా చేస్తాం అని ప్రకటిస్తున్నారు. అంటే అప్పటికి కనీస ప్రమాణాలను ఇంకా తగ్గించనున్నారని మనం అనుకోవాలి. ఇక అంతకంటే తక్కువ స్థాయిలో ఆహారం పొందితే బతకడం అసాధ్యం అవుతుంది. కనుక దరిద్రులు అనే వారు ఉండరు అధికారుల లెక్కల్లో.

గడిచిన మూడు దశాబ్దాల కాలంలో వాస్తవానికి పేదరికం గణనీయంగా పెరిగింది. 2200 క్యాలరీలు (గ్రామాల్లో), 2100 క్యాలరీలు (పట్టణాల్లో) శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేని వారు 1993-94లో 58.5 శాతం గ్రామాల్లో, 57 శాతం పట్టణాల్లో ఉన్నారు. 2004-05 సంవత్సరం నాటికి వారు 69.5 శాతం గ్రామాల్లో, 65 శాతం పట్టణాల్లో అయ్యారు. ఆ ఏడాది కరువు సంవత్సరం. అందుచేత తర్వాత కొంత మెరుగుపడింది. ఐనా 2011-12 నాటికి 67 శాతం గ్రామాల్లో, 62 శాతం పట్టణాల్లో పౌష్టికాహారం పొందలేని వారున్నారు. 2017-18 పౌష్టికాహార లభ్యత గణాంకాలకు విడుదల చేయకుండా తొక్కిపెట్టారు. ఐనా 2011-12 తో పోల్చి ఆహారం కోసం చేసిన ఖర్చును, దానికి లభించే ఆహారపు క్యాలరీలను లెక్కిస్తే గ్రామీణ ప్రాంతంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య 80 శాతం పైబడి వుంది. పట్టణాల్లో పరిస్థితి 2011-12 నాటి స్థితిలోనే కొనసాగుతోంది. 2023-24కి సంబంధించి పూర్తి గణాంకాలు ఇంకా వెలువడలేదు. కాని కరోనా ప్రభావం కూడా పరిగణనలోకి తీసుకుంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉండేవారి సంఖ్య మరింత పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.ఇటువంటి తప్పుడు ప్రకటనలు ప్రపంచబ్యాంకు గాని, ఆయా ప్రభుత్వాలు గాని ఇవ్వడానికి కారణం వారు అనుసరించిన తప్పుడు తర్కమే. మొదట్లో వారు దారిద్ర్యరేఖ ప్రమాణాన్ని సరిగ్గానే తీసుకున్నారు. కాని ఆ తర్వాత ఆ దారిద్ర్యరేఖను ప్రతీ ఏటా అంచనా వేసేటప్పుడు పౌష్టికాహార ప్రమాణాలను లెక్కలోకి తీసుకోకుండా పక్కనబెట్టారు.

# బ్రిటన్ ఎన్నికలు-టోరీలకు గడ్డు పరిస్థితి!



వచ్చే ఏడాది జనవరి వరకు పార్లమెంటు గడువు ఉన్నప్పటికీ జులై నాలుగున ముందస్తు ఎన్నికలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్ నిర్ణయించాడు. లేబర్ పార్టీతో పోల్చితే టోరీల పలుకుబడి 21 పాయింట్లు తక్కువగా ఉన్నట్లు సర్వేలు చెబుతుండగా తీసుకున్న ఈ నిర్ణయం అనేక మందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. అక్టోబరు లేదా నవంబరులో ఎన్నికలకు వెళతారన్న పండితుల అంచనాలు తలకిందులయ్యాయి. ఇటీవలి కాలంలో రిషి సునాక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువలన రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు, ఓటమి తీవ్రత ఎక్కువగా ఉండవచ్చు గనుక దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న చందంగా ఇప్పుడు ఎన్నికలు జరిపితే ఓడినా గౌరవ ప్రదంగా కొన్ని సీట్లు తెచ్చుకోవచ్చన్న ఎత్తుగడే ప్రధానంగా కనిపిస్తోంది.మేనెల పదమూడవ తేదీ సర్వే ప్రకారం లేబర్ పార్టీ 44, టోరీలు 23పాయింట్లతో ఉండగా ప్రధాని రిషి సునాక్ పనితీరు బాగోలేదన్నవారు గత ఏడాది జూన్‌తో పోల్చితే 57 నుంచి 65శాతానికి పెరిగారు. వ్రతం చెడినా ఫలం దక్కుతుందా ?

సునాక్ దంపతుల సంపద 12 కోట్ల నుంచి 65.1కోట్ల పౌండ్లకు పెరిగిందని తాజాగా సండే టైమ్స్ ధనికుల జాబితాలో ప్రకటించింది. కానీ ప్రధానిగా జనాభిమానం మాత్రం దిగజారుతోంది. పద్నాలుగేళ్ల టోరీల పాలన పొదుపు చర్యలతో జనం విసిగిపోయారు.అన్ని విధాలుగా కార్మికవర్గం దెబ్బతిన్నది. లండన్ కింగ్స్ కాలేజీ జరిపిన అధ్యయనం ప్రకారం 2010-20 సంవత్సరాల మధ్య ప్రభుత్వ పొదుపు విధానాల వలన 148 వేల మంది మరణించారు. ఇళ్ల అద్దెలపై అడ్డుఅదుపూ లేదు, బలహీనవర్గాల ఇళ్ల పథకాన్ని రద్దు చేశారు. ప్రపంచంలో బాగా అభివృద్ధి చెందిన దేశాలలో బ్రిటన్ ఒకటిగా చెబుతున్న సంగతి తెలిసిందే. జనాభా 6.7 కోట్ల మందిలో ఒక ప్రమాణాన్ని తీసుకుంటే కోటీ పది లక్షలు, ఇళ్ల ధరలను కూడా పరిగణనలోకి తీసుకుంటే 1.44 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు అంచనా. పిల్లల్లో 42.2 లక్షల మంది దారిద్ర్యంలో ఉన్నారు. పది సంవత్సరాల క్రితం ఈ సంఖ్య 22.8 లక్షలు. 2021-22లో దాదాపు 2.8 లక్షల కుటుంబాలకు ఇళ్లు లేవు. అక్కడ ఉన్న చట్టాల ప్రకారం ఎవరికైనా ఇల్లు లేకపోతే కనీసం ఆరునెలలు ఉండేందుకు ప్రభుత్వం ఇంటి వసతిని చూపాల్సి ఉంటుంది. ఎక్కడో ఒక దగ్గర నిద్రపోతూ పని చేసే వారు గణనీయంగా ఉన్నారు. అలా నిద్రపోతూ దొరికిన వారికి వెయ్యి పౌండ్ల వరకు జరిమానా విధించే నిబంధనలను ప్రభుత్వం చేసింది. ద్రవ్యోల్బణం పెరుగుదల కారణంగా జీవన వ్యయం విపరీతంగా పెరిగింది. మన దేశంలో తగినంత ఉపాధి చూపటంలో విఫలమైన నరేంద్రమోడీ సర్కార్ నిర్వాకం కారణంగా పేదలు ఆహారధాన్యాలు కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నారు.ఈ కారణంగానే 80 కోట్ల మందికి నెలకు ఐదు కిలోల చొప్పున ఐదేళ్ల పాటు ఉచితంగా ఇస్తున్నట్లు సరిగ్గా ఎన్నికలకు ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే. బ్రిటన్‌లో తినటానికి తిండి దొరకనివారికి ఆహార కూపన్ల ద్వారా వారానికి మూడు రోజుల పాటు ఆహార పొట్లాలను అందిస్తారు. వాటిని ఆహార బ్యాంకులని ముద్దుపేరుతో పిలుస్తారు. ట్రసెల్ అనే పేరుతో ఉన్న ఒక ట్రస్టు నిర్వహిస్తున్న ఆహార బ్యాంకు నుంచి 2008-09లో కేవలం 25,899 మంది ఇలా ఆహార పొట్లాలతో కడుపు నింపుకుంటే 2022-23నాటికి "మన హిందువు, భారత సంతతి "గా అనేక మంది కీర్తించిన రిషి సునాక్ ఏలుబడిలో వారి సంఖ్య 29 లక్షల 86 వేల 203కు పెరిగింది.

పొట్ట చేతబట్టుకొని లేదా అణచివేతలను తప్పించుకొనేందుకు శరణార్థులుగా వచ్చే వారిని సహించలేని స్థితిలో బ్రిటన్ పెట్టుబడిదారీ వర్గం ఉన్నదంటే అతిశయోక్తి కాదు. దీన్ని ఎదుర్కొనేందుకు అనుమతి లేకుండా వచ్చే వారిని బలవంతంగా ఆఫ్రికాలోని రువాండా దేశానికి తరలించి అక్కడ శిబిరాల్లో ఉంచి వారికి బ్రిటన్‌లో ఆశ్రయం కల్పించాలా లేదా అన్నది నిర్ణయించేందుకు రువాండా ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకున్నది బ్రిటన్. అందుకు గాను ప్రతి మనిషికి ఇంత అని చెల్లిస్తుంది. ఉదాహరణకు మూడు వందలు అంతకు మించి జనాలను పంపితే పన్నెండు కోట్ల పౌండ్లు ప్రభుత్వానికి, ఇరవైవేల చొప్పున శరణార్థులకు చెల్లిస్తుంది. డబ్బు కక్కుర్తితో ర్వాండా సర్కార్ కూడా శరణార్థులను స్వీకరించేందుకు అంగీకరించింది. ముందు రువాండాకు తరలించి బ్రిటన్‌లో ఆశ్రయం కల్పించేదీ లేనిదీ అక్కడ విచారిస్తారు. ఆశ్రయం కల్పించేందుకు నిర్ణయిస్తే బ్రిటన్‌కు తిరిగి అనుమతిస్తారు లేకపోతే రువాండా అంగీకరిస్తే అక్కడే ఉండేందుకు లేదా మూడో దేశం ఏదైనా అంగీకరిస్తే అక్కడకు పంపుతారు.